క్లుప్తంగా

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన మద్దిమడుగు అంజయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శనివారం అక్కంపల్లి గ్రామ సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి ఆశ్రమంలో గాయత్రి యజ్ఞం



యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

కొండమల్లేపల్లి : మండలంలోని చింతచెట్టు తండాలోని విష్ణుపురంలోని శ్రీ సత్యసాయిఆశ్రమంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం గాయత్రి యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా లలిత, విష్ణు సహస్రనామాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల ధనయ్య, కాలం ప్రతాప్‌రెడ్డి, రాచమళ్ల నర్సింహా, చంద్రమౌళి, జగన్, దాచేపల్లి వెంకటేశ్వర్లు, మంచికంటి రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రికి సన్మానం



మంత్రిని సన్మానిస్తున్న లింగంగౌడ్

మిర్యాలగూడ టౌన్ : నూతనంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నియామకమైన పొన్నం ప్రభాకర్‌ను శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ డిక్లరేషన్ అమలు హామీని అమలు చేయాలని కోరినట్లు తెలిపారు.

బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి



సమావేశంలో పాల్గొన్న గిరిజన సంఘం నాయకులు

కొండమల్లేపల్లి : ఎమ్మెల్యే బాలునాయక్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ గిరిజన సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం కొండమల్లేపల్లి పాల శీతలీకరణ కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. దేవరకొండ ఎస్టీ రిజర్వ్‌డ్ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన బాలునాయక్‌కు మంత్రి పదవి కేటాయించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎంఏ.కైసర్‌ఖాన్, గంధం సురేష్, లాలునాయక్, పాండునాయక్, బూడిద మల్లేశ్‌యాదవ్, తోటపల్లి వెంకటయ్య, వరికుప్పల పాండు, బక్కలయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదినం



మిర్యాలగూడ : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



దేవరకొండ : కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నర్సింహ, తదితరులు

మిర్యాలగూడ : ఏఐసీసీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో, పార్టీ కార్యాలయంలో అలాగే దామరచర్ల మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశిరెడ్డి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, లావూరి ఇంద్రకుమార్, గోదాల జానకిరాంరెడ్డి, వెంకటకృష్ణ, శరత్ దామరచర్ల నాయకులు బంటు కిరణ్, నాగునాయక్, పగిడి జీడయ్యయాదవ్, దినేష్‌నాయక్, శివనాయక్, కృష్ణనాయక్, సద్దాం, పాపయ్య, ఖాదర్, రామయ్య, దుర్గా, చెన్నయ్య, రమణ, రవీందర్, నెహ్రూ, పద్మారెడ్డి, గాంధీ, సైదా పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సోనియాగాంధీ జన్మదిన కేక్‌ను కట్ చేసి ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్‌రావు, లక్ష్మయ్య, రాంమ్మూర్తి, నర్సింహ్మారావు, హనుమంతు, మల్లి తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ పుల్లెంల సైదులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు, స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, ఎంపీటీసీ రేణుక, నాయకులు పాల్గొన్నారు.

వేములపల్లి : ఏఐసీసీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగవెళ్లి మధు, పుట్టల శ్రీను, తంగెళ్ల సత్తిరెడ్డి, వెంకటేశ్వర్లు, వినోద్, గిరి, అజయ్ పాల్గొన్నారు.

దేవరకొండ : కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం దేవరకొండలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ శ్రీధర్ రెడ్డి, ఎండీ.యూనూస్, శిరందాసు కృష్ణయ్య, కొండ్రమల్లీశ్వరిశ్రీశైలంయాదవ్, దూదిపాల వేణుధర్ రెడ్డి, వడ్త్య దేవేందర్‌నాయక్, పున్న వెంకటేశ్వర్లు, లెండాలె మోహన్‌రావు, బత్తుల అమర్, నిరంజన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డిలు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కైసర్‌ఖాన్, ఉప సర్పంచ్ గంధం సురేష్,కోట్ల జగదీశ్, వస్కుల బక్కలయ్య, ముత్యాలు, పాండునాయక్, లాలునాయక్, శ్రీను, నీలం శ్రీనివాస్, స్వామినందీశ్వర్, మల్లేష్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, కుక్కల గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సహదేవుడు, నారాయణ, పాండునాయక్, సతీష్, రామయ్య, నాగిరెడ్డి, చిరంజీవి, ఖాజామొయినుద్దీన్, కుషలయ్య పాల్గొన్నారు.

హాలియా : స్వరాష్ట్ర కలను సాకారం చేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపి బంగారు తెలంగాణకు బాటలు వేసింది సోనియా గాంధీ జన్మదిన వేడులకు పట్టనంలోని ప్రధాన సెంటర్‌లో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొయినుద్దీన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సైదులు, యూత్ మండల అధ్యక్షుడు సైదులు, వెంకట్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పెద్దవూర : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, నాయకులు వెంకన్న, మురళి,వెంకటయ్య, అంజి, లక్ష్మయ్య, మల్లిఖార్జున్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : సోనియాగాంధీ జన్మదినం వేడుకలను పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత అని కొనియాడుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు జంగయ్య, కౌన్సిలర్ రామకృష్ణ, వేణు, హబీబ్, రాము, శ్రీకాంత్, గోవిందు, సలీమ్, విజయకాంత్, విక్రం పాల్గొన్నారు.

గుర్రంపోడు : ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, జాలచినసత్తయ్య యాదవ్,వడ్డగోని యాదగిరిగౌడ్, తిరుగుడు లింగారెడ్డి, శేషయ్య, శివార్ల శేఖర్ పాల్గొన్నారు.

చింతపల్లి : సోనియాగాంధీ జన్మదినాన్ని చింతపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పవన్ కుమార్, లింగంపల్లి వెంకటయ్య, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : చౌరస్తా వద్ద కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాడుగులపల్లి : కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ సైదులు, నాయకులు



వేములపల్లి : సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



దామరచర్లలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



గుర్రంపోడు : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



పెద్దఅడిశర్లపల్లి : అంగడిపేటలో..



పెద్దవూరలో..



హాలియా: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు



నాగార్జునసాగర్ : పైలాన్‌కాలనీలో..



అడవిదేవులపల్లి లో..

ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా జానారెడ్డి



పెద్దవూర : ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ నక్కల జానారెడ్డి వరుసగా రెండోసారి ఎన్నుకున్నారు. ఈనెల 7నుంచి 10వ తేదీ వరకు జరిగే జాతీయ మహాసభల్లో ఆయనను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని తనకు అవకాశం కల్పించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

12న విద్యార్థులకు వ్యాసరచన పోటీ

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 12వ తేదీన అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నట్లు ఆ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఈనెల 12 అల్లం కిరణ్ వర్ధంతి సందర్భంగా ఈ పోటీలు ఉదయం 10 గంటల నుంచి 11గంటల వరకు లోటాస్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాసరచన పోటీ 'రైతులు పండించిన పంటలకు ఎందుకు ధరలు నిర్ణయించలేకపోతున్నారు' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు అల్లం కిరణ్‌కుమార్ వర్ధంతి 13వ తేదీన అందించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలో ప్రతిభాను కనబరిచిన వారికి ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కోసం సెల్ నెంబరు– 9848239275 నెంబరును సంప్రదించాలన్నారు.

ప్రపంచ తెలుగు కళా ఉత్సవాలకు ఆహ్వానం



వల్లంపట్ల అబ్రహం

మిర్యాలగూడ : ఈనెల 16, 17 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా తాడేపల్లిగూడెంలో నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన ఆనాటి 'చదువు వెలుగు' జిల్లా పాట డైరెక్టర్, వల్లంపట్ల అబ్రహంకు ఆహ్వానం అందింది. శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో బుద్దాల కన్వెన్షన్ హాల్‌లో 30గంటల పాటు నాన్‌స్టాప్‌గా నిర్వహించే తెలుగు సాహిత్య కళా ఉత్సవాల రాష్ట్ర కమిటీకి ఆయన ఎంపికకావడంపై కళాకారులు అభినందనలు తెలిపారు.

ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయడం హర్షణీయం

గరిడేపల్లి : రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయడం హర్షణీయమని మండలంలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులు అన్నారు. శనివారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు మచ్చ హుస్సేన్, మేకపోతుల నర్సయ్యగౌడ్, పెండెం ధనయ్యగౌడ్, రావుల సాయిగోపి, బచ్చలకూరి నాగరాజు, మచ్చ హుస్సేన్, పిడమర్తి అంజిరామ్, సైదులు, రాతికింది వీరస్వామి, వట్టికూటి అంజయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం



డిపో వద్ద సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మహిళా కౌన్సిలర్లు

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 48గంటల్లోనే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాల్లో రెండు గ్యారంటీ పథకాలకు శ్రీకారం చుట్టడంపై మిర్యాలగూడ మహిళా కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపో వద్ద సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి మహిళా కౌన్సిలర్లు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్, మహిళా కాంగ్రెస్ కౌన్సిలర్లు పందిరి అనిత, కొమ్మన నాగలక్ష్మి, చల్లా నాగమ్మ, ఫర్హాన, గుంజ చంద్రకళ, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి కేవీ రెడ్డితో పాటు మహిళా నాయకురాళ్లు పరమేశ్వరీ, లత తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ఇది తొలి అడుగు



ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయ శాఖ ఏడీఏ, డీఎస్పీలు

మిర్యాలగూడ టౌన్ : మహిళా సాధికారతకు ఇది తొలి అడుగని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఏడీఏ పోరెడ్డి నాగమణి, డీఎస్పీ వెంకటగిరి అన్నారు. శనివారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహాలక్ష్మి పథకం కింద చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని స్థానిక డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణం గురించి మహిళలను వారు అడిగి తెలుసుకున్నారు. మహిళలు, విద్యార్థినులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్లు కూడా ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. మిర్యాలగూడ డిపో నుంచి ఉచిత ప్రయాణం మొదటి బస్సు నల్లగొండకు వెళ్లింది. ఈ కార్యక్రమంలో డీఎం బొల్లెద్దు పాల్, ఎంఎఫ్ పుప్పాల యాదగిరి, ఆర్టీసీ ఉద్యోగ, సిబ్బంది జానకిరెడ్డి, ఎక్బాల్, కేవీ రెడ్డి, జి. శ్రీనివాస్, బాలస్వామి, పరంగి నాగేశ్వర్‌రావు, జనార్దన్, కడియం రమేష్, రాములు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం శనివారం అధికారికంగా ప్రకటించడంతో మండల కేంద్రం తోపాటు మాల్ వెంకటేశ్వర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్సు ఎక్కి మహిళలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఉచిత బస్సు రవాణా సద్వినియోగం చేసుకున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు హాలియా ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చాలా ఆనందంగా ఉంది



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు తెలంగాణలో ఎక్కడికైనా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం చాలా ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వృద్ధ మహిళల వరకు ఉచితంగా ఇవ్వడం ఎంతో పెద్ద ఖర్చు అయినప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ఈ అవకాశాన్ని కల్పించారు. మాకు ప్రయాణ ఖర్చులు మిగులుతాయి.

- బంగారీ, రంగారెడ్డిగూడెం, పీఏపల్లి

చరిత్రలో నిలిచిపోతుంది



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుంది. కర్ణాటక రాష్ట్రం తరువాత ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం మేము స్వాగతిస్తున్నాం. ఈ నిర్ణయంతో మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. దూర ప్రాంతాలకు వెళ్తున్న వారికి వెసులుబాటు ఉంటుంది.

- రిజ్వానా, మిర్యాలగూడ

పింఛన్ డబ్బులు మిగులుతాయి



ఈ రోజు నుంచి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని తెలిసింది. ఇది నాలాంటి పెన్షన్ తీసుకునే వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నా కూతుళ్ల తానికి పోయేందుకు పెన్షన్ పైసలు ఖర్చుపెట్టే దాన్ని ఇప్పుడు నా పెన్షన్ డబ్బులు మిగులుతాయి.

- మండల లక్ష్మమ్మ, చలకుర్తి, పెద్దవూర మండలం

రద్దీగా అనుగుణంగా బస్సుల ఏర్పాటు

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా ప్రయాణికుల రద్దీని బట్టి ఆయా రూట్లలో బస్సులను సిద్ధం చేసినట్లు ఆర్టీసీ డీఎం రాజీవ్ ప్రేమ్ కుమార్ తెలిపారు. శనివారం దేవరకొండ బస్టాండ్‌లో ఈ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత ఆర్టీసీ ప్రయాణంలో భాగంగా ్న బస్సు ఎక్కే మహిళలకు జీరో టిక్కెట్టు ఇస్తున్నట్లు తెలిపారు.

సంతోషంగా ఉంది



నేను హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నాను. దీంతో రోజు బస్సులో ప్రయాణం చేయాల్సి ఉంటుంది. మాకు వచ్చే జీతం డబ్బుల్లో బస్సు కిరాయిలకు రూ.2వేల నుంచి రూ.2500 ఖర్చవుతుంది. కానీఇప్పుడు చాలా డబ్బులు ఆదా అవుతాయి. సీఎం రేవంత్‌రెడ్డికి మా మహిళల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు.

- అశ్విని, కొండభీమనపల్లి, దేవరకొండ మండలం

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజా మహోత్సవం



కొండమల్లేపల్లి : అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్న భక్తులు



ఇరుముడులతో శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప మాలధారులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప మహాపడిపూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళకు చెందిన తంత్రి సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం అంగరంగవైభవంగా సాగింది. పట్టణానికి చెందిన అయ్యప్ప మాలాధారులతో పాటు దేవరకొండ, చింతపల్లి, పెద్దవూర మండలాలకు చెందిన అయ్యప్పమాలాధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నీలా లక్ష్మయ్య, పస్నూరి యుగేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, గౌరు వెంకటేశ్వర్లు, సలహాదారులు నీలా విజయ్‌కుమార్, బూరుగు శ్రీకాంత్, కాంశెట్టి హరీష్, సముద్రల మహేశ్ పాల్గొన్నారు.

ఘనంగా ఇరుముడి మహోత్సవం

పెద్దవూర : హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవాన్ని శనివారం మండలంలోని బట్టుగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. 30మంది స్వాములు 41రోజుల పాటు మండలకాల దీక్షను చేపట్టిన అయ్యప్ప స్వాములు శనివారంతో మండలకాల దీక్షను పూర్తి చేసుకొని శబరిమలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, లింగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, , రాజు, శ్రీరాములు, కొండల్, ప్రశాంత్, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రెడ్డికాలనీలో శనివారం పులిమేడు ఆశ్రమంలో అయ్యప్పస్వామి పూజలను నిర్వహించారు. అయ్యప్ప గురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి కన్యస్వామితో పూజలను చేయించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు గోదాల జానకిరాంరెడ్డి, తాళ్ల వెంకట్‌రెడ్డి, దేశిడి కిశోర్‌రెడ్డి, యాదిరెడ్డి, రాజా, మోబైల్ శ్రీను, రంగారావు, అనంతసాయి, గిరి, నరేష్, శివకోటి శివ తదితరులు పాల్గొన్నారు.